విషయము నెం.131 :

విషయము :- ఐదు సంవత్సరములు పై బడిన దినసరి వేతనముల పనివారలకు క్రమబద్ధీకరణ గురించి.

::-::

ఎజెండా నోటు :-

విశాఖ నగరాభివృద్ధి సంస్థ తమ తీర్మానం నెం.49, తే/08-07-1987దీన ఐదు దిన సరి వేతనముల పని వారల క్రమ బద్ధీకరణ విషయమై కూలంకషముగా పరిశీలించి నిర్ణయమునకై తదుపరి బోర్డు సమావేశము నకు సమర్పించవలసినదిగా ఉపాధ్యక్షున్ని కోరుచూ తీర్మానించడమైనది.

పై తీర్మానమును పురస్కరించుకొని ఉపాధ్యక్షులు విషయమును సమగ్రముగా పరీక్షచేసి యున్నారు. చేతిలో పని భారం లేకున్నప్పటికీ విచ్చలవిడిగా దినసరి వేతనముల పని వారలను నియామకము చేయుచున్నారని తలచి, అప్పటి ఉపాధ్యక్షులు తే/30-09-1986దీ నాటికి ఉన్న ఎన్.ఎం.ఆర్.పని వారలను గణనములోనికి తీసుకొని, కుల ప్రాతిపదికలను అనుసరించి 204 మంది ఎన్.ఎం.ఆర్. పని వారలు ఉన్నట్లు ఖరారు చేసి యున్నారు. పై 204 మంది ఎన్.ఎం.ఆర్. పని వారలలో 49 మంది ప్రావీణ్యులుగానూ, 155 మంది అప్రావీణ్యులుగానూ, ఖరారు చేసి యున్నారు. పై 155 మందిలో 29 మంది అటెండర్లు/ఛైనమేన్లుగా ప్రమోషను యివ్వగా, మరి 39 మంది సంస్థను శాశ్వతముగా విడిచి వెడలి పోయినారు. పైన 39 మంది పోవుట వలన పని భారముచేత 16 మందిని క్రొత్తగా నియామకం చేసి యున్నారు. కావున దినసరి వేతనములపై 152మంది పని చేయుచున్నట్లు రూఢి అయినది. పై సంఖ్యలో 49మంది ప్రావీణ్యులు కాగా 103 మంది అప్రావీణ్యులుగా ఖరారు చేయడమైనది. వారు ఈ క్రింది చూపబడిన సెక్షన్లలో ప్రస్తుతము పని చేయుచున్నారు.

| క్రమ సంఖ్య | విభాగము పేరు | | ప్రావీణ్యులు | అప్రావీణ్యులు |
|---|---|---|---|---|
| 1. | పరిపాలన విభాగం | : | 16 | - |
| 2. | సాంకేతిక విభాగం | : | 21 | 42 |
| 3. | ప్రణాళిక విభాగం | : | - | 6 |
| 4. | నగర అటవీ విభాగం | : | 66 | 1 |
| | మొత్తం | : | 103 | 49 |

పై శాఖలందు పనిచేయుచున్న ఎన్.ఎం.ఆర్.పని వారలలో ఒక సంవత్సరము మొదలు కొని ఏడు సంవత్సరములు సర్వీసుగల వారు కలరు. అట్టి/ అట్టి వారి గురించి కొన్ని విషయములు.

| క్రమ సంఖ్య | ఎన్.యం.ఆర్.పనివారలు | | పొందిన సర్వీసు | మొత్తం సంఖ్య |
|---|---|---|---|---|
| | అప్రావీణ్యులు | ప్రావీణ్యులు | | |
| 1. | 3 | — | 7 సం.లు ఆ పైబడి | 3 |
| 2. | 4 | — | 6 ,, ,, | 4 |
| 3. | 5 | 2 | 5 ,, ,, | 7 |
| 4. | 4 | 8 | 4 ,, ,, | 12 |
| 5. | 13 | 11 | 3 ,, ,, | 24 |
| 6. | 28 | 18 | 2 ,, ,, | 46 |
| 7. | 25 | 10 | 1 ,, ,, | 35 |
| 8. | 21 | — | సం.నకు తక్కువ. | 21 |
| మొత్తం: | 103 | 49 | | 152 |

పైన చెప్పిన ఎన్.ఎం.ఆర్.పనివారల అమలు గురించి పరిశీలించగా ప్రస్తుతము ఉన్న స్థ ములను దృష్టిలో ఉంచుకొని వారిని తదుపరి అమలుకు ఎంతైనా అవసరము కనబడుచున్నది.

ఎన్.ఎం.ఆర్.పనివారల క్రమబద్ధీకరణ విషయమై, గతములో నగరాభివృద్ధి సంస్థ తమ తీర్మానం నెం.132, తే/17-11-1980దీ నందు 3 సంవత్సరములు పూర్తిచేసిన 38 మంది ఎన్.ఎం.ఆర్.పని వారలను క్రమబద్ధీకరణ చేసియున్నది. వారు తదుపరి అటెండర్లు/ఫైర్‌మేనులుగా ప్రమోషను చేయబడినారు.

ప్రభుత్వం వారి ఆదేశములు నెం.1320,తే/15-12-1981దీ నందు 5 సం.లు పని చేసియున్న ఎన్.ఎం.ఆర్.పని వారికి క్రొత్తగా ఖాళీలను కల్పించి వారిని నియామకం చేయుటకు ఆదేశములు యిచ్చియున్నారు. పై ఆదేశములు నగరాభివృద్ధి సంస్థకు వర్తించక పోయిననూ మునిసిపల్ కార్పొరేషన్ వారు పై ఆదేశముల మేరకు క్రమ బద్ధీకరణ చేసి యున్నారు.

ప్రస్తుతం నగరాభివృద్ధి సంస్థలో 5 సం.లు పై పడిన సర్వీసు గల ఎన్.ఎం.ఆర్. పని వారలు 14 మంది ఉండి యున్నారు. వారి గురించి కొన్ని విషయములు.

| క్రమ సంఖ్య | పేరు | | సర్వీసులో అడుగుపెట్టిన తేదీ |
|---|---|---|---|
| | సర్వశ్రీ | | |
| 1. | ఎం.అప్పల నాయుడు, అప్రావీణ్యుడు | | 16-12-1979 |
| 2. | ఎన్.సన్యాసి రావు, | ,, | 01-01-1980 |
| 3. | పి.సింహాచలం, | ,, | 01-07-1980 |
| 4. | పి.శ్రీనివాస రావు, | ,, | 01-03-1981 |
| 5. | టి.సూర్యారావు, | ,, | 01-03-1981 |
| 6. | కె.సూర్యనారాయణ, | ,, | 01-03-1981 |
| 7. | పి.సన్యాసి రావు, | ,, | 01-0[illegible] |

- 3 -

| 1. | 2. | | 3. |
|---|---|---|---|
| 8. | జి.అప్పారావు, | అప్రావీణ్యుడు | 01-04-1981 |
| 9. | ఎం.క్రిష్ణ, | .. | 01-08-1981 |
| 10. | జె.ఎస్.గుప్త, | ప్రావీణ్యుడు | 02-12-1981 |
| 11. | డి.గోపాల రావు, | అప్రావీణ్యుడు | 19-01-1981 |
| 12. | ఇ.ఈశ్వరావు, | .. | 13-05-1982 |
| 13. | బి.నాగభూషన రావు, | ప్రావీణ్యుడు | 15-05-1982 |
| 14. | బి.శ్రీనివాస రావు, | అప్రావీణ్యుడు. | 19-07-1982 |

పై పరిస్థితిలో ప్రభుత్వ ఆర్డర్ నెం.1320, తే/15-12-1981 దీని నగరాభివృద్ధి సంస్థకు వర్తించునో? లేదో? ప్రభుత్వంను స్పష్టీకరించవలసినదిగా కోరుటకు నిర్ణయించడమైనది.

ఎన్.ఎం.ఆర్.ల క్రమబద్ధీకరణ ప్రతిపాదన ప్రస్తుతమునకు ప్రభుత్వం స్పష్టీకరణ అందినంతవరకూ వాయిదా వేయుటకు సమావేశమును కోరడమైనది.

SUBJECT NO.131

Resolved to regularise the services of 14 N.M.Rs pect u Poly wy 5 years and above service as listed out in the Agenda Note. It is also resolved to list out the N.M.Rs who are appointed without the orders of Vice-Chairman and place the same in the next board meeting.

(signature) 24/10/87.
CHAIRMAN

ఐదు సంవత్సరములు ఆపైబడి సర్వీసు ఉండి ఎజెండా నోట్‌లో
ప్రతిపాదించబడిన 14 మంది దినసరి వేతన పనివారి
సర్వీసులను క్రమబద్ధీకరణ చేయుటకు తీర్మా
నించడమైనది.
మరియు ఉపాధ్యక్షుల వారి ఉత్తర్వులు లేకుండా నియమింప
బడిన దినసరి వేతన పనివార్ల యొక్క లిస్టు తయారు చేసి
తదుపరి సమావేశమునందు ప్రవేశపెట్టుటకు
తీర్మానించడమైనది.
(signature)
24/10.